08ATP27_08ATP27.qxd 31-01-2026 AM 12:08 Page 1



## గుడిసెకు నిప్పు అంటుకొని ఆరు మేకలు సజీవ దహనం

**అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త**


కాలి బూడిదైన మేకలు

అమరాపురం మండల పరిధిలోని కేంకెర గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటల సమయం లో కోగా నరసింహప్ప పొలంలో ఏర్పాటు చేసుకున్న గుడిసె ఉన్నట్లుండి శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో పాటు అందులో ఉన్న ఆరు మేకలు సజీవంగా దహనం కావడం పట్ల బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతినిత్యం లాగే కేంకెర గ్రామంలోకి వచ్చి నిత్యవసర సరుకులు తీసుకో పోదామని ఇంటి దగ్గరికి వచ్చి ఉండగా, గుర్తుతెలియని వ్యక్తుల పని వల్లనో గాని లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు కన్నీటి పర్యంతం అయ్యాడు. అయ్యో దేవుడా! కూలి పని చేసుకుని బతికే మాకు ఉన్న ఫలంగా గుర్తు తెలియని వ్యక్తులు చేతుల్లో గుడిసె, ఆరు మేకలు, నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయాయని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తన కుటుంబానికి జీవనాధారంగా పెంచి పోషించుకుని కూలీ పనులను చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ గడుపుతుండేవారని ఉన్నఫలంగా జరిగిన ఘోరం ద్వారా మా కుటుంబం వీధిన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంస్పందించి ఆ నిరుపేద అభాగ్యులను ఆదుకోవాలని వారు కన్నీటి పర్యాంతం అయ్యారు. ఈ సంఘటనను చూసిన గ్రామ ప్రజలు మేకలు కాలి బూడిద అయ్యాయని ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు స్పందించి ఆ దళిత కుటుంబానికి చెందిన కోగా నరసింహ కుటుంబాన్ని ఆదుకోవాలని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆకతాయిలా పని వల్ల అడవికి నిప్పు, మానవాళికి ముప్పు అనేటువంటి నినాదంతో, ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని అడవికి నిప్పు పెట్టకూడదని అటవీశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించిన దాఖలాలు కూడా లేవు. లేనిచో ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని చర్చించి కొంటున్నారు. ఏమైనాప్పటికీ కూడా అటవీ శాఖ అధికారులు అడవుల్లో ఉన్నటువంటి కొన్ని చెట్లను మరియు పక్షులు మూగజీవాల రక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియంలో సైన్స్ ప్రయోగశాల నమూనాలు

**బెలుగుప్ప, జనవరి 30 ప్రభాతవార్త**


విద్యార్థులు నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సైన్స్ ప్రయోగశాల నమూనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.శివ, మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నమూనాలు 250 రకాల నమూనాలను తయారుచేయడం హర్షనీయంఅన్నారు. ఈకార్యక్రమంలో బెలుగుప్ప ఉన్నత పాఠశాల, సన్‌రైజర్స్ ఇంగ్లీష్‌మీడియంపాఠశాల, అనకనహాల్‌ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈప్రయోగశాల నమూనాలనుచూడటానికి వచ్చి అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ శివమాట్లాడుతూ.. శ్రీనివాస విద్యానికేతన్‌లో ఇటువంటి సైన్స్‌ప్రయోగశాల ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. ఇదే విధంగా విద్యార్థులను ప్రోత్సహించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి వారి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో 100కి వంద శాతం విద్యార్థులు పాసవుతున్నారని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సుమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


సైన్స్ ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ తదితరులు

## వెంటనే అర్జీలను పరిష్కరించండి

**అధికారులకు ఎమ్మెల్యే కాలువ సూచన**

**కనేకల్లు జనవరి 30 ప్రభాతవార్త**


ప్రజా దర్బారులో ఎమ్మెల్యే కాలవ

ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కారాన్ని చూపించాల్సిన అవసరం అధికారులపై ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంపై అధికారులకు ఆయన హితోపదేశం చేశారు. మీకు వచ్చిన అర్జీని మరో అధికారికి పంపించి పరిష్కారం చేశామంటే అది సరైన నిర్ణయం కాదని సూచించారు. అర్జీదారుడు ఆశించిన విధంగా పరిష్కరించినప్పుడే అది నాణ్యమైన పరిష్కారం అవుతుందన్నారు. పిజిఆర్ఎస్ విధానం ద్వారా ఈ అర్జీలను సంబంధిత ఉన్నతాధికారులు కూడా చూసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎవరి శాఖలకు సంబంధించిన అర్జీలను వారు పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందనీ, ప్రజలు కూడా సంతోషపడతారన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బాల్లో 523 అర్జీలు స్వీకరించగా అందులో 73 శాతం పరిష్కరింపబడ్డాయని, ప్రోగ్రెస్ లో 125 ఉండగా వివిధ కారణాల వలన ఏడు పెండింగ్లో ఉంచడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ విధానంలో త్వరగా సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించేలా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

## ఏఎన్‌కె డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో...ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు



ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు

**గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త**

పట్టణంలోని ఏఎన్‌కె డిగ్రీ కాలేజీ ఏడవ రోజు ముగింపు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో దత్తత గ్రామం కసిరెడ్డిపల్లిలో మొదట ఎంపిపి స్కూల్‌కు వెళ్లి హెచ్ఎం చిట్టెమ్మ. ఉపాధ్యాయుడు బి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయప్రకాష్, రాజేంద్ర. ప్రభాకర్. నరేష్. తదితరులు హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ 7 రోజుల కార్యక్రమానికి సహకరించినందుకు స్కూలు పిల్లలకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి 7 రోజులు సహకరించి నందుకు గ్రామ ప్రజలకు పిఓ రామాంజినేయులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సందేశ యాత్రలో రఘువీరా వెంట నరసింహులు

**గోరంట్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త**


పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్

సందేశ్ యాత్ర పేరుతో మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డి చేపట్టిన 50 కిలోమీటర్ల పాదయాత్రలో పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు పాలుపంచుకున్నారు. మహాత్మా గాంధీ సందేశ్ యాత్రలో భాగంగా సేవా మందిర్ నుండి విరాంధరావురం లోని మహాత్మాగాంధీ చౌక్ వరకు జరిగిన పాదయాత్రలో పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, రాయదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చిన్నప్పయ్య, ధర్మవరం మాజీ ఇన్‌చార్జ్ అశ్వత్థనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర ప్రారంభం

**గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త**


కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

గంజాయి నిర్మూలించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్, భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 29 నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైందన్నారు. గంజాయి వల్ల కలుగు అనర్థాలపై పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల అండదండలతో పట్టణంలో గంజాయి ముఠా విచ్చలవిడిగా చెలరేగిపోతుందని ఆరోపించారు. పాఠశాలలు, కళాశాలలే లక్ష్యంగా ముఠా రెచ్చిపోతుంటే పోలీసు వ్యవస్థ నిద్రపోతోందని మండిపడ్డారు. గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతోందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి గంజాయిని నిర్మూలించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, చిన్న, సాయి, వంశీ, వరుణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త**


బహుమతులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య, ఆఫీసియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ప్రతి విభాగంలో విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కర్ణాటకం నాగార్జున, రాష్ట్ర ఆవోపా నాయకులు మిట్టా లోకేంద్రనాథ్, అధ్యక్షులు ధారా రాము, కార్యదర్శి కొప్పరపు సుబ్రహ్మణ్యం, జయంతి వెంకట్, నాయకులు కోటా రఘు, పేరకం సురేష్, కందూరి మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి వేడుకల్లో...వైసిపి నాయకులు

**గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త**


నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు

బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం గోరంట్ల పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి జోహార్లు అర్పించారు. అనంతరం దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటరెడ్డి, జొన్న ఆంజనేయులు, ఓబుల్‌కుమార్, కురుబ సత్యనారాయణ, నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత విగ్రహం పట్ల ఇంత నిర్లక్ష్యమా...!

**ఆగ్రహంతో నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ...!**

**ధర్మవరం,జనవరి30,ప్రభాతవార్త**


నిరసన తెలుపుతున్న విద్యార్థిసంఘ నాయకులు.

జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి నామాలనాగార్జున మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను కాపాడటంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అయితే, గాంధీ వర్ధంతి వంటి కీలకమైన రోజున మునిసిపల్ అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యాన్ని ఎస్.ఎఫ్.ఐ తీవ్రంగా ఖండించింది. విగ్రహం పరిసరాలను శుభ్రం చేయకపోవడం, కనీసం పూలమాలలు వేసి నివాళులు అర్పించడంలో అధికారులు విఫలమయ్యారని మహాత్ముని విగ్రహం వద్ద పేరుకుపోయిన దుమ్ము, చెత్తను తొలగించడంలో మునిసిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని తెలిపారు.జాతీయ పండుగలు, మహనీయుల వర్ధంతి/జయంతి కార్యక్రమాలను విస్మరిస్తున్న అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు అమన్, ఉపాధ్యక్షులు బాలాజీ, అఖిల్, గోవర్ధన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మైలార లింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**అగళి, జనవరి 30 ప్రభాతవార్త**


మైలార లింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

గత మూడు రోజులుగా రజకవీధిలో మైలార లింగేశ్వరస్వామి కలిశ స్థాపన, గోపుర స్థాపన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మైలార లింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. యోగేశ్వరారాధన, దీక్షహోమం, ప్రముఖ పూజలు, రుద్రహోమాలు, ప్రాణప్రతిష్ఠ, ప్రాకారోత్సవం, అంకురార్పణ, రుద్రాభిషేకం, జపాలు, దుర్గా హోమాలు, పున్యావహనం తదితర కార్యక్రమాలను పురోహితులు రఘురామ్ శాస్త్రి, శుభ్రహ్మణ్యశాస్త్రి, వైభవ శాస్త్రిల ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి. నూతన దేవాలయాల నిర్మాణంతోపాటు కలిశస్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. 101 కలిశాలతో మహిళలు పూజలు నిర్వహించారు. హోమం, అభిషేకాలు అనంతరం మహామంగళహారతితో కార్యక్రమం ముగించారు. హాజరైన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైలార లింగేశ్వరస్వామి గుడికట్టు అన్నదమ్ములు, గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు.


హోమాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## కులాలు, మతాలను అధిగమిస్తేనే అభివృద్ధి సాధ్యం

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్. ఎస్పి సతీష్ కుమార్

**కనగానపల్లి జనవరి 30 ప్రభాతవార్త**

ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.శ్యాంప్రసాద్ అన్నారు. పౌరుల హక్కులను పరిరక్షించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పని చేస్తుందని ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు.


హాజరైన గ్రామ ప్రజలు.

మండల పరిధిలోని తగరకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పౌర హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని తెలియజేశారు. కుల వివక్షత అంటరానితనం నిర్మూలనతోనే ప్రగతి సాధిస్తామన్నారు. రైతు పండించే పంట, ప్రమాదం జరిగినప్పుడు ఎదుటివారు ఇచ్చే రక్తం, దేశాన్ని కాపాడే సైనికులు కులమతాలకు అతీతమన్నారు. కుల,మతాల ఆధారంగా ముందుకెళితే ఏదీ సాధించలేమన్నారు. తమిళనాడులో పుట్టిన తాను కులమతాల బేరీజు వేసుకుని అక్కడే ఉండిపోయి ఉంటే ఇక్కడిదాకా వచ్చి ఉండేవాడిని కాదని ,ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని ముందుకెళితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతామని, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈజీ మనీ కి అలవాటు పడకుండా లక్ష్యంతో కష్టపడి ముందుకెళ్లాలన్నారు. ఇదే సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణపై వివరించారు. తహసీల్దార్ గుండ్లమడుగు వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా రెవెన్యూ పరిపాలన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌర హక్కులపై అవగాహన కలిగించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పౌర హక్కులపై అవగాహన పెంపొందించి, సమానత్వం మరియు న్యాయంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలనే సందేశం ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, సీఐ శ్రీధర్, ఎస్సై రిజ్వాన్, మహిళలు,ప్రజలు, యువత పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్లు పంపిణీ

**గుమ్మఘట్ట జనవరి 30 ప్రభాతవార్త**


వాహనదారులకు హెల్మెట్లు అందజేస్తున్న ఎస్సై చిన్న రాయుడు

రోడ్డు భద్రత నియమ నిబంధనలను ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని గుమ్మఘట్ట సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రాయుడు పేర్కొన్నారు రోడ్ సేఫ్టీ మిషన్‌లో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్లు వాడాలని సూచిస్తూ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు వాహనదారులు ట్రిబుల్ రైడింగ్ చేయడం గాని మద్యం తాగి వాహనం నడపడం గాని మైనర్ డ్రైవింగ్ చేయడం గాని పరిమితికి మించి వేగంతో ప్రయాణించిన గాని సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినగాని మరొకరికి ఇలాంటివి ఇబ్బందికరమైనటువంటివి చేయకూడదని రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని ఈ విధంగా చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు హెల్మెట్ ధరించుకొని ప్రయాణించు వారికి అభినందనలు తెలిపారు.

## రొళ్లలో పదోన్నతి పొందిన కానిస్టేబుల్


సబ్ ఇన్స్పెక్టర్గా ఎన్నికయన చాంద్ బాషా

**రొళ్ల జనవరి30 ప్రభాతవార్త:**

పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చాంద్ బాషా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎన్నికయ్యారు. 2018 బ్యాచ్ కానిస్టేబుల్గా ఎంపికై.. ప్రస్తుతం రొళ్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన గ్రూప్2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా విజయం సాధించారు. అతని విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే సాగింది. ఎంపిక పట్ల రొళ్ల ఎస్ఐ గౌతమి,సిబ్బంది అభినందించారు.

## గ్రామ సచివాలయాల్లో మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలి

**కొత్తచెరువు రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెసి మోర్య భరద్వాజ్**

**పుట్టపర్తి, జనవరి 30, ప్రభాతవార్త**

గ్రామ సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జెసి మోర్య భరద్వాజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొత్తచెరువు మండల రెవెన్యూ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాసిల్దార్ బాలాంజనేయులు తో మండలంలోని రెవెన్యూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదట రైతుల ద్వారా వచ్చిన మ్యుటేషన్ దరఖాస్తులు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. నిబంధనల మేరకు మ్యుటేషన్ ఫైల్స్ ను పరిష్కరిస్తున్నార అని విచారించారు. అలాగే మండలంలో జరుగుతున్న రీసర్వే పనులపై ఆ తీశారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో అందుతున్న అర్జీలను నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. కార్యాలయ ఆవరణలోని మీసేవకేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్నసేవలను తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ చౌక దుకాణం 2 లో 65 ఏళ్లు పైబడిన కార్డు లబ్దిదారులకు బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి, సిఎస్డిటిషబ్నమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను ఢీకొని యువకుడు మృతి

**లేపాక్షి, జనవరి30 ప్రభాతవార్త**

మండలపరిధిలోని పి.సడ్లపల్లి పులమతి గ్రామాలమధ్యన ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనదారుడు ఇసుక ట్రాక్టర్ ను ఢీకొన్న సంఘటనలో స్పాట్ డెత్ చెందాడు. జూమాకుల పల్లికి చెందిన సునీల్ అనే బేల్దారు హిందూపురం వైపు వెళుతుండగా పులమతి వైపు అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో సునీల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఎస్సై నరేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ముగ్గురు దొంగలు ఆరెస్ట్

**- ఒక కారు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం - 1కేజీ 500 గ్రాముల వెండి స్వాధీనం - వివరాలను వెల్లడించిన ఎస్.ఐ.సత్యనారాయణ**




పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు, ఇతర సామాగ్రిని చూపుతున్న దృశ్యం , మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

**చెన్నేకొత్తపల్లి, జనవరి 30 ప్రభాతవార్త**

వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల కళ్లుకప్పి తప్పించుకొని తిరుగుతున్న 11కేసులలోని ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి కారు, 3 ద్విచక్ర వాహనాలు, అలాగే 1కేజీ 500గ్రాముల వెండిని స్వాదీనం చేసుకున్నామని చెన్నేకొత్తపల్లి ఎస్.ఐ.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. జనవరి 27వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో మండలంలోని ఎన్ఎస్ గేటు నుండి ధర్మవరం వెళ్లే రోడ్డులో వున్న బ్రిడ్జి క్రింద అనుమాబాస్పదముగా తిరుగుతున్న వీరిని ఎస్.ఐ సత్యనారాయణ అలాగే అయన సిబ్బంది చూసి వీరిమీద అనుమానం రావడంతో పట్టుకొని విచారించగా వీరు చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామములో వున్న ఎరుకుల కులానికి చెందిన సాకే నారాయణప్ప కుమారుడు సాకే శివ( 27), లెట్ వెంకటరాముడు కుమారుడు గుజ్జల విజయ్ అలియాస్ నిక్కర్ విజయ్ (35), అలాగే సాకే గంగాధర కుమారుడు సాకే తరుణ్(23) వీరు ముగ్గురు కలిసి 2023 నుండి 2026 వరకు చెన్నేకొత్తపల్లి, ధర్మవరం, గార్లదిన్నె, రామగిరి పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన 11కేసులలో ముద్దాయిలుగా వున్నారని ఎస్.ఐ తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 2024లో జరిగిన చిన్నపల్లి గ్రామములో ఒక ఇంటిలో ఒక బంగారు చైన్, ఒక జత బంగారు కమ్మలును దొంగలించారు. ఎన్ఎస్ గేటులోని పెట్రోల్ బంక్ వద్ద ఒక వ్యక్తి వద్ద నుండి వివో ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఫోన్ వీటితో పాటుగా రూ.6 వేల నగదు దొంగలించిన కేసులో, ధర్మవరం 2టౌన్ పోలీస్‌స్టేషన్ పరిదిలోని శారద నగర్‌లో ఒక ఇంటిలో ఒక జత కమ్మలు, ఒక వెండి మొలతాడు, ఒక జత కాలు పట్టీలు దొంగ తనం కేసులో, అలాగే ఇదే ధర్మవరం 2 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2025లో ధర్మవరం పట్టణములోని డీఎల్ఆర్ కాలనీలో ఒకఇంటిలో ఒక జత బంగారు కమ్మలు, ఒక బంగారు డాలర్, రెండు బంగారు గుండ్లను దొంగలించిన కేసులో, అలాగేగార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌లో 2026వ సంవత్సరంలో ఒక టివిఎస్ స్టార్ సిటీ ద్విచక్ర వాహనం దొంగలించిన కేసులో 2026లో చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణములలో పార్కు చేసిన ఒక ద్విచక్ర వాహనాన్ని, అలాగే ధర్మవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యాదవ స్ట్రీట్‌లోగల ఒక ఇంటిలో తాళి బొట్టు, గిన్నె బొట్టు, లక్ష్మీబిల్ల వున్న నల్లపూసల చైన్, ఒక జత బంగారు కమ్మలు, మాటీలు, ఒక జత రాళ్ళ యాంగిల్స్, చుట్టూ చైన్ రెండు బంగారు ఉంగరాలు, వెండి వస్తువుల దొంగతనం కేసులో, రామగిరి పోలీస్‌స్టేషన్ పరుధిలో కుంటిమద్ది గ్రామములోని ఎస్‌సి కాలనీలోని ఒక ఇంటిలో వెండి అమ్మవారి ముఖం వెండి దీపాలు, రెండు జతలు, వెండి కలిసం చెంబు, కామాక్షి దీపం, ఒక జత బంగారు కమ్మలు దొంగతనం కేసులో మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో సర్పంచి ధనుశ్రీ ఇంటిలో సాయిబాబా డాలర్ వున్న బంగారు చైన్, రెండు చేతి ఉంగరాలు, ఒక జత బంగారు కమ్మలు, నల్లపూసల దండ, ఒక జత మాటేలు, రెండు చిన్నపిల్లల ఉంగరాలు, వెండి మొలతాడు, వెండి గోలసుల దొంగతనం కేసులోను, అలాగే ధర్మవరం టౌన్ సిద్దయ్య గుట్టలో ఒక ద్విచక్ర వాహనం దొంగతనం కేసులోనూ, అలాగే అనంతపురం టౌన్‌లోని చెరువుకట్ట గల గోపాల ఇంటిలో ఒక ద్విచక్ర వాహనం దొంగలించిన మొత్తం 11 దొంగతనాల కేసులలో ఈ ముగ్గురి ప్రమేయం ఉన్నదని ముద్దయిల విచారణలో తేలిందన్నారు. వీరు దొంగిలించిన వాటిని అనంతపురంలోని అట్టికా గోల్డ్ ప్రవేట్ కంపెనీ వారు కొనుగోలు చేసేవారని తెలిసింది. కావున అట్టికా గోల్డ్ ప్రవేట్ కంపెనీ కో ఆర్డినేటర్ ఎస్.అనిఫ్ కుమారుడు షేక్ అల్తాఫ్( 23), అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విజయకుమార్, అలాగే ఈ కంపెనీయొక్క జోనల్ మేనేజర్ వీరిపైన కూడా కేసు నమోదు చేసామని వీరిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 30-01-2026 PM 11:25 Page 1



## మడకశిరకు కృష్ణాజలాలు తెచ్చిన ఘనత టిడిపిదే..

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి.

**మడకశిర టౌన్ జనవరి 30 ప్రభాతవార్త**

మడకశిరకు కృష్ణాజలాలు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు కాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి మడకశిరకు రెవెన్యూ డివిజన్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో రెవిన్యూమంత్రిగా ఉన్న వ్యక్తి కూడా సాధించలేనివి ఒక బృహత్కర కార్యక్రమాన్ని మన ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు సాధించారన్నారు. అతి త్వరలో గుడిబండ చెరువుకు కృష్ణజలాలు రావడంలోభాగంగా జలహారతి చేయబోతున్నామని గుడిబండ మాజీ సర్పంచ్ ఈరలక్కప్పకు కూడా తెలుగుదేశం పార్టీ నుండి ఆహ్వానిస్తామన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మార్చి నెలలో గుడిబండ చెరువుకు కృష్ణ జలాలు, అదేవిధంగా హాలుకూరు, అమరాపురం చెరువులకు కృష్ణ జలాలు ఇచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జలహారతి చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. సోలార్ ప్రాజెక్టు నియోజకవర్గంలో వ్యవసాయంలో గిట్టుబాటు కాక వేలాది ఎకరాలు భూములు బీడు భూములు ఉంటూ దాన్ని చూసి చలించినటువంటి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రైతులందరికీ ఒక స్థిరమైన ఆదాయం కలిగించాలని సదుద్దేశంతో 15 వేల ఎకరాలకు సోలార్ ప్రాజెక్టు తీసుకురావడం జరిగింది. మడకశిర,గుడిబండ మండలాల్లో ప్రతి రైతుకు 15 ఎకరాల రైతులందరికీ కూడా ఎకరాకు ఏడాదికి 31 వేల రూపాయలు లీజు రైతులకు కూడా ఇవ్వబోతున్నారని తెలిపారు. వైకాపా పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఏఒక్కరికి పట్టా ఇవ్వలేదని చెప్పడం చాలా హాస్యాస్పదమన్నారు. ఈనెల 23వ తేదీన మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా పదివేల మంది పేద కుటుంబాల వారికి ఒకే వేదిక మీద ఒకే రోజు పదివేల మందికి ఇళ్ల పట్టాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతులమీదుగా అందజేస్తే అది మీకు కనపడలేదా వినపడలేదని వైసీపీ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్పకు మేము ప్రశ్నిస్తున్నామన్నారు.18 నెలల కాలంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రైతులకు,తాగునీటి బోర్లకు దాదాపు వెయ్యి ట్రాన్స్ఫార్మర్లను ఆయన చేతులు మీదుగా ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మీ ప్రభుత్వం 201924 వరకు ఎలాగ చీకటి రాజ్యం జరిగింది ఎన్ని వసూళ్లు జరిగాయి ప్రతి పనికి కూడా ధర కట్టి ప్రజల నుండి వసూలు చేయడం జరిగిందన్నారు. మడకశిరలో మార్పు మొదలైందని నియోజకవర్గ ప్రజల కలలకు రెక్కలు వచ్చాయని ప్రజల కలలు సహకారం అవుతున్నాయని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం వ్యక్తమవుతుందని దీన్ని గమనించాలని ఈ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని తెలియజేస్తూ ఇటువంటి చౌకబారు విమర్శలను మానాలని వైకాపా పార్టీ నాయకులనుకోరుకుంటున్నాను అనిఅన్నారు. ఈపట్టణఅధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్ నాగరాజు. తాలూకా ఎస్సి సెల్ నాయకుడు మారుతి. పట్టణ ఎస్సీ సెల్ నాయకుడు శ్రీరాములు. తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజి వర్ధంతి వేళ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం- ఎస్‌ఎఫ్‌ఐ నిరస

**ధర్మవరంటౌన్, జనవరి 30 ప్రభాతవార్త**



గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గాంధీజీ వర్ధంతి రోజు మున్సిపల్ అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి నామాల నాగార్జున పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని శుభ్రంచేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ గాంధీవర్ధంతి రోజు కనీసం పూలమాల వేసి నివాళులర్పించడంలో అధికారులు విఫలమయ్యారని మహాత్ముని విగ్రహం వద్ద పేరుకుపోయిన దుమ్ము,చెత్తను తొలగించడంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. జాతీయ పండుగలు, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను విస్మరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాద్యకులు శ్రీనాథ్, పట్టణ అధ్యక్షులు అమన్ ఉపాధ్యక్షులు బాలాజీ, అఖిల్, గోవర్ధన్, సాయిలు పాలొన్నారు.

## గురువుకి వందనం గురువుకు కృతజ్ఞత వేడుకను నిర్వహించిన శిష్యురాలు

**వజ్రకరూరు జనవరి 30 ప్రభాతవార్త**



వ్యాయమ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయురాలు వినీత, కుటుంబ సభ్యులు

ఆటలు, విద్యను నేర్పి ఒక ప్రయోజకురాలిగా తీర్చిదిద్దిన గురువుకు కృతజ్ఞత వేడుకను(గ్రాట్యుటీ సెర్మాని), నూతనంగా ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన వినీత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని చిన్న హోతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. గడేహోతూరు గ్రామానికి చెందిన వినీతకు చిన్నతనంలోనే తల్లిదండ్రులు దూరమయ్యారు. మేనమామలు తీర్థప్ప, తిమ్మప్ప, సిద్ధప్ప లు ఆమెకు అన్ని వారై విద్యాబుద్ధులు నేర్పించారు. ఆటల పట్ల శ్రద్ధ చూపుతుండడంతో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ ఖో ఖో ఆటలో నిష్ణాతురాలుగా తీర్చిదిద్దాడు. దీంతో ఆమె పలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటి, ప్రశంసా పత్రాలు, అవార్డులు సొంతం చేసుకుంది. నాడు గెలుచుకున్న అవార్డులు సర్టిఫికెట్లే నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 25 లో ఎటువంటి పోటీ పరీక్షలు రాయకుండానే టీచర్ ఉద్యోగాన్ని తెచ్చిపెట్టాయి. అందుకు కృతజ్ఞతగా ఆమె వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రభాకర్ కు కృతజ్ఞత వేడుకను నిర్వహించింది. వేడుకలో భాగంగా పిఈటి ఉపాధ్యాయ దంపతులను శాలువాకప్పి సన్మానించి, కుటుంబ సభ్యులతో కూడిన చిత్రపటాలను, గిఫ్టులను అందజేసింది. ఆమె చదువుకుంటున్నప్పుడు పాఠశాలలో ఉన్నటువంటి టీచింగ్ స్టాఫ్ కు, మధ్యాహ్న భోజనకార్మికులను, అటెండర్‌ను శాలువాలుకప్పి సన్మానించింది. పలువురు గ్రామ పెద్దలు ఆమెని ఈసందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్రిస్వామి, వేణుగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు షాహిన్ డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, గ్రామస్తులు ఈశ్వరయ్య, రవి, చాంద్ బాషా, సదానంద, డిష్ విజయ్, రఘు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా మహాలక్ష్మి పూజలు

**అగళి, జనవరి 30 ప్రభాతవార్త**



రత్నగిరిలో వెలసిన పురాతన కొల్హాపుర మహాలక్ష్మి అమ్మవారి పూజలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు అమ్మకు ప్రీతికరమైన రోజు కావున పూజలు, అభిషేకాలు అనంతరం ఘనంగా పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శుక్రవారం, మంగళవారం రోజు మహాలక్ష్మి పూజలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. ముఖ్యంగా మహిళా భక్తులు అమ్మవారి పూజలు, గంగపూజలు, హారతులు నిర్వహించడానికి వస్తుంటారు. మహామంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### - జాతిపిత విగ్రహం ముందు నిరసన తెలిపిన సీపీఐ నాయకులు



జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సీపీఐ డిమాండ్ చేసింది. గాంధీజీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నియోజవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.సుల్తాన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును చెరిపేయాలన్న దురుద్దేశంతో ఉపాధి హామీ పథకానికి ఆయన పేరును తొలగించి కూలీలకు నష్టం కలిగించే అనేక మార్పులు చేసి జీ రామ్ జీకి పేరుతో కొత్త చట్టాన్ని ఏకపక్షంగా తీసుకొచ్చి నియంతృత్వ పోకడలు అమలు చేస్తోందన్నారు. వామపక్ష, ప్రజాస్వామ్య పక్షాలు సాగించిన నిరంతర పోరాట ఫలితంగా నాడు యుపీఏ ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, కూలీలకు పని హక్కును కల్పించే చట్టాన్ని తీసుకొస్తే నరేంద్ర మోదీ ప్రభుత్వం నేడు కూలీలకు పని గ్యారెంటీను తొలగించి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపేలా మార్పులు చేసి కార్పొరేట్‌కు బాసటగా నిలుస్తోందని మండిపడ్డారు. పాత చట్టం కొనసాగించే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల కార్యదర్శులు జి.మోహన్, హైసాన్‌బాషా, డి.ఆంజినేయులు, మహిళా విభాగం నాయకురాలు నూర్జహాన్ బేగం, సీపీఐ సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి, ఎస్.బసవరాజు, బ్రహ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు భీమలింగ, గణప వీరభద్ర, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైకాపా పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి పూజలు

**అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త**



వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప విచ్చేయుచున్నట్లు ఆయన తెలిపారు.ఈ పూజా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీ కాదని సిబిఐ వారు విచారణ జరిపి కల్తీలేని లడ్డుగా నిర్ధారించడంతో ఈ విషయానికి సంబంధించి పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందుకుగాను మండలంలోని పంచాయతీ కన్వీనర్లు, అనుబంధ కమిటీ పంచాయతీల కన్వీనర్లు, పంచాయతీ కమిటీ సభ్యులు పంచాయతీల అనుబంద కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మండలంలోని సీనియర్ నాయకులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు

## నేడే పెన్షన్ల పంపిణీ...

### మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య

**ధర్మవరం,జనవరి30,ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య

ధర్మవరం పట్టణంలోని 40 వార్డులలో శనివారం 31తారీఖునే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 39 సచివాలయ ఉద్యోగులలో గల 280 మందిని ఎంపిక చేసి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం పట్టణంలో 17,907 మందికి 7 కోట్ల 84 లక్షల 34 వేల 500 లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ పెన్షన్‌లో 4,000,6,000, 10,000, 15,000 రూపాయలు ప్రకారం పంపిణీచేస్తామని తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల ఇంటివద్దకే సచివాలయ ఉద్యోగులు చేరుకొని పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ తీసుకునేవారు ఎవ్వరికీ లంచం ఇవ్వరాదని వారు స్పష్టం చేశారు. అలా ఎవరైనా అడిగిన వెంటనే సమాచారము ఇవ్వాలన్నారు. కావున పెన్షన్ దారులు కూడా సహకరించాలని తెలిపారు.

## వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

### - తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**అగళి, జనవరి 30 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త వీరలక్కప్ప ఎమ్మెల్యే ఎంఎస్.రాజుపై అనుచితవ్యాఖ్యలు చేయడంమానుకోవాలని జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, సింగిల్‌విండో అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి అన్నారు. అధికారం చేపట్టి 18 నెలల్లోనే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఎంఎస్.రాజు నియోకవర్గఅభివృద్ధికి నిరంతరంపని చేస్తున్నారని హంద్రీనీవాకాలువద్వారా కృష్ణజలాలను మడకశిరకు, గుడిబండ చెరువులకు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే ఎంఎస్.రాజుదని తెలిపారు. ఒకవైపు పరిశ్రమలు, మరోవైపు రైతులకష్టాన్ని దృష్టిలోఉంచుకుని వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకుఅందించారన్నారు. గ్రామగ్రామాల్లో సిసిరోడ్లు వేయించారని దాదాపు 220బోర్లు తవ్వించి నియోజకవర్గంలో నీటి సమస్యను తీర్చిన ఘనతఎమ్మెల్యేదని, ఎన్నోఏళ్లుగా రైతులు రెవెన్యూసమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రహించి రెవెన్యూ డివిజన్‌ను మడకశిరకు తెప్పించిన ఘనత ఎంఎస్.రాజుదని, ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఆమారారని, ఒకపక్క వక్కబోర్డు, మరోపక్క డిఫెన్స్ పరిశ్రమ, కష్టాల్లో ఉన్న పేదలకు కోట్లాది రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ తెచ్చి ఆదుకుంటున్నారని అలాంటి అభివృద్ధి చేసేఎమ్మెల్యేని చెప్పడుమాటలు విని వీరలక్కప్ప విమర్శించడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీనాయకులు హెచ్చరించారు. నోరుఅదుపులో పెట్టుకోవాలన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న నారాయణస్వామి

ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పేర్కొన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో శుక్రవారం పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా వద్ద 4వ రోజు నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి అవయవాలలో కళ్ళు అతి ప్రధానమైనవన్నారు. కళ్ళను ఎవ్వరూకుడా నిర్లక్ష్యంచేయరాదని సూచించారు. శిబిరాల నిర్వాహకులను నారాయణస్వామి అభినందించారు. ఇందులో భాగంగా హాజరైన వారికి కంటిలో పొర, చూపు మసక, కంటినొప్పి, నీళ్లు కారడం, చూపు తగ్గడం తదితర పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన వారికి బళ్లారికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబు, వార్డు ఇన్‌చార్జ్ అంజి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం వారోత్సవాలు

**రామగిరి, జనవరి 30 ప్రభాతవార్త**




వందేమాతరం ఆకారంలో ఉన్న విద్యార్థులు

శ్రీషిరిడి సాయి విద్యానికేతన్‌లో వందేమాతరం వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఆంగ్ల అక్షరాలలో వందేమాతరం ఆకారంలో కూర్చోబెట్టి, వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత, బంకించంద్ర చటర్జీ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలలో బ్రిటిష్ వాళ్లపైన పోరాటం చేయడానికి మీ జీవితాన్ని రచించి పత్రికల ద్వారా చైతన్యం తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు, పాఠశాల టీచర్స్ మూకుమ్మడిగా వందేమాతర గీతం ఆలపించి దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## గంజాయితో జీవితాలు సర్వనాశనం -ఎస్ఐ

**గుత్తి, జనవరి 30 ప్రభాతవార్త**



సైకిల్ యాత్రను ఎస్ఐ సురేష్ ప్రారంభించిన దృశ్యం

యువత జీవన ప్రమాణాలను హరించి వేస్తూ వారి కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న గంజాయిని వినియోగించరాదని ఎస్ఐ సురేష్ బాబు హితవు పలికారు. గంజాయి వినియోగించినా, రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ చేపట్టిన సైకిల్ యాత్రను శుక్రవారం స్థానిక గాంధీచౌక్ వద్ద డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్నతో కలిసి ఎస్ఐ ప్రారంభించారు. విద్యార్థి యువజన సంఘాలు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రమేష్, తరిమెల గిరి, నవీన్‌యాదవ్, అశోక్, పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా ఈరలక్కప్ప నోరు అదుపులో పెట్టుకో..

**రొళ్ల జనవరి30 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మడకశిర వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప పై రొళ్ల మండల టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు..మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నీ కంటికి కనపడవా ఈరలక్కప్ప అంటూ ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి గతంలో మీ వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధికి బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం నువ్వు సిద్ధంగా ఉన్నావా.. అంటూ సవాల్ విసిరారు. గతంలో మడకశిర నియోజకవర్గంలో అవినీతి వరదల పరించిన వైకాపా నాయకులు ఇప్పుడు అనవసరమైన మాటలు మాట్లాడడం మానుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలంటే మీరు డబ్బులు కట్టించుకొని రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరిగింది కానీ కూటమి ప్రభుత్వంలో చేసుకున్న అర్హులైన ప్రతి రైతులందరికీ ఉచితంగా ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు ఒక మీటరు తారు రోడ్డు వేయని మీరు, అధ్వానంగా గుంతలమయమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో శరవేగ వేయడం జరిగిందన్నారు. ఇటీవల పలు అభివృద్ధి పనులకు మండలానికి రూ.50 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. మరోసారి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసిన వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, టిడిపి రాష్ట్ర కుంచిట్టిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ,యువ నాయకులు భరత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అత్యదిక ఉత్తీర్ణత సాధించాలి

**గుమ్మఘట్ట జనవరి 30 ప్రభాత వార్త**




విద్యార్థులుతో మాట్లాడుతున్న ఎంపిడిఓ జయరాములు

మండల కేంద్రములోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్మఘట్ట నందు వంద రోజుల ప్రణాళిక సందర్భంగా పదవ తరగతి పాఠశాల గుమ్మఘట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.జయ రాములు ఉన్నత పాఠశాలను సందర్శించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 16వ తారీకు నుండి ప్రారంభమగును కావున విద్యార్థులందరూ ఒక మంచి ప్రణాళికతో నిబద్ధతతో శ్రద్ధగా చదువుకొని అందరూ మంచి ఉత్తీర్ణత సాధించి అత్యదిక మార్కులతో పాస్ కావలసిందిగా విద్యార్థులందరికీ తెలియజేశారు ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్బాస్, మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## “పంకా” పాలనలో... ఇంటింటికి లబ్ధి చేకూర్చాం

### - గోరంట్లలో ఆగని మట్టి రగడ...వ్యక్తిగత విమర్శలకు దారి తీసిన వైనం
### - గోరంట్ల సర్పంచు టార్గెట్‌గా విమర్శనాస్త్రాలు
### - తెలుగు తమ్ముళ్ల వ్యాఖ్యలపై కౌంటర్ అటాక్ చేసిన...మండల వైసీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ముఖ్య నేతలు

**గోరంట్ల, జనవరి 30 ప్రభాతవార్త**

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని తెలుగుదేశం పార్టీ నాయకులకు సందేహముంటే గడపగడపకు వెళ్దాం రండి జనమే సమాధానం చెబుతారు అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులకు కౌంటర్ ఎటాక్ చేశారు గోరంట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్‌లు మాట్లాడుతూ గోరంట్ల మండలంలో శాశ్వత అభివృద్ధి ఏదైనా జరిగిందంటే అది జగన్ వల్లే జరిగిందని నాటి అభివృద్ధిని నేడు మేము చేశామని కూటమినేతలు చెప్పుకోవడం సిగ్గుచేటని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గోరంట్ల పట్టణంలోని చిత్రావతిపై బ్రిడ్జి గాని, పుట్టపర్తి ప్రాంతం నుంచి పైపులైన్ గాని, ప్రస్తుతం గోరంట్ల చుట్టూ నిర్మాణ దశలోని బైపాస్ రోడ్లు కానీ, పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ రోడ్డు, కూరగాయల మార్కెట్ రోడ్ల విస్తరణ మరియు పంచాయతీ కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణం వంటి అనేక శాశ్వత నిర్మాణ పనులు చేసింది ఎవరో తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరామ్‌నాయక్ డిమాండ్ చేశారు. గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్‌ను టార్గెట్ చేస్తూ మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ తీవ్ర ఆరోపణలు చేశారు. అలాగే మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలోనూ నివాసాల మధ్య నిత్యం మందు అమ్ముతూ ధనార్జన చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అర్.వెంకట్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సాయికుమార్, ఉప సర్పంచు శ్రీనివాసులు, జొన్న ఆంజనేయులు, లక్ష్మినారాయణ, కురుబ సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, గుడిసె నాగరాజు, ఈశ్వర, జయచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే , ఎంపీ చేతుల మీదుగా శంకుస్థాపన . . .

### క్రీడాకారుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ మంత్రి పల్లె

**కొత్త చెరువు జనవరి 30 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో రెండు కోట్లతో ఇండోర్ స్టేడియం స్టేడియం నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంపీ పార్థసారథి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా శనివారం మధ్యాహ్నం 2 గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని సత్యసాయి బాబా జూనియర్ కళాశాల మైదానంలో గత ఏడాది లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తచెరువుకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ఎమ్మెల్యే హామీ మేరకు అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించి అక్కడికక్కడే రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు ముఖ్యమంత్రి హామీ మేరకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రులు నారా లోకేష్ ,రాష్ట్ర రోడ్లు రవాణా ,క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు తక్షణం చేపట్టే విధంగా నిధులు మంజూరు చేశారు.దీంతో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ఈ ప్రాంతపు క్రీడాకారుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ,మంత్రులు నారా లోకేష్ బాబు,రామ్ ప్రసాద్ రెడ్డికి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి స్థానిక ప్రజలు ,క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇండోర్ స్టేడియం నిర్మాణ పనుల్లో శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హిందూపురం ఎంపీ పార్థసారథి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,స్థానిక ప్రజాప్రతినిధులు , ప్రభుత్వ అధికారులు విచ్చేయనున్నారు.

## హిందూ ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉంది



పార్టీలోకి చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్

**పుట్టపర్తి టౌన్, జనవరి 30, ప్రభాతవార్త**

హిందుత్వం పై దాడులు నిర్వహించే మతోన్మాదులను అణచివేయడానికి బిజెపి మరింత బలపడాల్సిన అవసరం ఉందని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ తెలిపారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీలోకి పలువురు చేరారు. ఈ సందర్భంగా పుట్టపర్తి అర్బన్ కన్వీనర్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆవుల సుబ్బరాయుడు, పుట్టపర్తి పట్టణానికి చెందిన కిరణ్, లాయర్ నాగార్జున, మీనాక్షి స్వప్న, మామిళ్ళకుంట క్రాస్ కి చెందిన వెంకట శివయ్య, కొత్తచెరువు విశ్రాంత ప్రొఫెసర్ శివప్రసాద్ పార్టీ లోకి చేరారు. వీరికి జిల్లా అధ్యక్షుడు శేఖర్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ, ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి హిందుత్వాన్ని కాపాడుతూ, దేశ రక్షణకై ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, సనాతన ధర్మాలను కాపాడడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే ప్రజలకు, దేశానికి సేవ చేసే పార్టీ అని ప్రతి ఒక్కరు దాన్ని గ్రహించి ఇటీవల దేశం కోసం ఎంతోమంది భారతీయ జనతా పార్టీపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాలను పరిరక్షించడం కోసం టీటీడీ నిధులను వెచ్చించి దేవాలయాల అభివృద్ధి, దేవాలయాల పునరుద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణం, తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. దేశ రక్షణ కోసం, తన ప్రాణాలు సైతం అర్పించే ప్రధాని మోడీ ఆని తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద కమ్మవారి కి చెందిన ఆవుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నరసింహులు, వెంకటేష్, ఓబులేష్, లక్ష్మన్న, లక్ష్మిరామ్, నాయక్, సాయి గణేష్, ఈశ్వరప్ప, ఆ దెన్న తదితరులు పార్టీలోకి చేరారు.

# గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను అనుసరించాలి

**-మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమంలో వక్తలు**

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్రతీజ్ఞ చేస్తున్న దృశ్యం

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతిఒక్కరూ అనుసరించాలని జీఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ అన్నారు. పట్టణం లోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ 78వ వర్ధంతిను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా పంచాయతీ సీనియర్ ఎలక్ట్రీషియన్ యు.గోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమానికి నేతృత్వం వహించిన మహాత్మా గాంధీజీ పిలుపునందుకొని దేశం మొత్తం ఆయన అడుగుజాడల్లో ముందుకు నడిచి బ్రిటీష్ పాలకులను దేశం నుండి తరిమికొట్టిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక 1948 జనవరి 30 ఆయన గాడ్సే తుపాకీ గుండ్లకు మహాత్ముడు నేలకొరిగారని ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పేరొ ్కన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది పంచాయతీ కార్యాలయంలో కుష్ఠ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి కుష్ఠ వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అబుల్లా, వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, పి.లెనిన్‌బాబు, పి.రాము, వైద్య ఆరోగ్య శాఖ స్థానిక ఎంఎల్‌హెచ్‌పీ కె.మమత, ఏఎన్ఎం టి.జయలక్ష్మి, ఆశ కార్యకర్తలు జి.ప్రమీళ, ఎస్.సంధ్యారాణి, ఎం.శారధ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు అలవాటు జీవితాలను నాశనం చేస్తుంది

**- యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ప్రిన్సిపాల్ డి.ఆదినారాయణ - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గంజాయి దుష్ప్రభావాలపై ఎస్ఎఫ్ఐ అవగాహన సదస్సు**

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న యుపీఎస్ సీఐ బి.మహానంది

మాదక ద్రవ్యాలను వినియోగించే అలవాటు ఎవరి జీవితాలనైనా నాశనం చేస్తుందని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది,



హాజరైన విద్యార్థులు

ఎస్ఐ పి.జనార్ధన నాయుడు, ప్రిన్సిపాల్ డి.ఆది నారాయణ అన్నారు. జిల్లాలో గంజాయిను నివారించాలన్న ఉద్దేశంతో ఎస్ఎఫ్ఐ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఈనెల 29 నుంచి సైకిల్ యాత్ర చేపట్టిన క్రమంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు గంజాయి-దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సదస్సుకు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం.హరూన్ రషీద్ అధ్యక్షత వహించగా సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ గంజాయికు అలవాటుపడి అనేక మంది యువకులు, విద్యార్థులు బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకొంటున్నారన్నారు. జిల్లాలో గంజాయి ముఠా కళాశాలలు, పాఠశాలలవద్ద విద్యార్థులే లక్ష్యంగా చాక్లెట్లు, సిగరెట్లు, ఫెవికాల్ రూపంలో గంజాయిను విక్రయిస్తున్నారన్నారు. గంజాయికు అలవాటు పడటంవల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు ఏర్పడి, మత్తులో విచక్షణా జ్ఞానం కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటారన్నారు. తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా బాగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఎల్.రాజేష్, నాయకులు నిఖిల్, తిరుమలేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు

**డి.హిరెహాళ్ జనవరి 30 ప్రభాతవార్త**



హత్య ఘటన స్థలాన్ని ఎస్ఐతో కలిసి పరిశీలిస్తున్న సిఐ

తల్లి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. డి.హిరెహాళ్ మండలం చెర్లోపల్లి గ్రామంలో గురువారం రాత్రి కుపేందర్ రెడ్డి(33) తన స్వగృహంలో హత్యకు గురైనట్లు ఆయన చెప్పారు. మృతుడు మద్యంకు బానిసై మానసిక స్థితి కోల్పోయి డబ్బు కోసం తల్లిదండ్రులను వేధించేవాడని, ఈ క్రమంలోనే తిరిగి రాత్రి గొడవ పడడంతో బాధలను భరించలేక తండ్ర దొడ్డప్ప ఆయన తమ్ముడు దేగరాజు మృతుడిపై కర్రలతో దాడి చేయడంతో తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తల్లి శకుంతలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై వివరించారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం సహకారంతో హత్యకు సంబంధించిన ఆధారాలను సేకరించినట్లు ఎస్ఐ తెలిపారు.

# డ్రైవర్ నాగభూషణ రావు కు ఉత్తమ అవార్డు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30, ప్రభాతవార్త**



ఉత్తమ డ్రైవర్‌గా అవార్డు అందుకుంటున్న నాగభూషణరావు

కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న నాగభూషణ రావుకు ఉత్తమ అవార్డు లభించింది. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డివిజన్ కార్యాలయం నందు జరిగిన ప్రమాద రహిత డ్రైవర్ల అభినంద సభలో ఆయన ఆర్టీసీ అధికారులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 27 ఏళ్ల సంవత్సరాలపాటు ప్రయాణికులకు సురక్షితమైన డ్రైవింగ్ ను అందించిన నాగభూషణరావు ను ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు. అనంతరం అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఉత్తమ డ్రైవర్ గా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# నేడు బసవనపల్లిలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ పర్యటన

**అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో నేడు అనగా శనివారం ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నట్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జయకుమార్ లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బిటి చెన్నప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ లు మంజు తారక్, పాల్గొన్నారు. నేడు జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జీలు పంచాయతీ కన్వీనర్లు బూత్ ఇన్చార్జీలు డీలర్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, యానిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానిక నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు బసవన పల్లి లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం, పంటల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన

**ఏ..పి.సిఎన్ఎఫ్.మడకశిర డివిజన్ అధికారి రమేష్**

**అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త**



రైతులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

మండల పరిధి లోని మద్దనకుంట, బసవనపల్లి, కాచికుంట తదితర ఎన్ ఎం ఎన్ ఎఫ్ గ్రామాల్లో రైతుల భూసార పరీక్షలు మరియు జియో ట్యాగింగ్, రైతులు పెట్టే పంటల సరళి మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో వారి పంటలను శుక్రవారం పరిశీలించి ఏపీ సీ ఎన్ ఎఫ్ మడకశిర డివిజన్ అధికారి రమేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మద్దనకుంట గ్రామానికి చెందిన ఎంజారప్ప పొలంలో ఏటీఎం మోడల్, గడ్డజాతి ఆకుకూరలు, ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్, పిఎండిఎస్ క్రింద మామిడి పంట సాగు, వక్క తోటల సాగుపై వివరించారు. ముఖ్యంగా ఒకే పంట సాగు కాకుండా వివిధ పంటలను సాగు చేయడం, ద్వారా భూమి సారవంతమవుతుందని ఆయన తెలిపారు. రసాయనిక ఎరువులను వాడకం తగ్గించాలని, ధన ధ్రువ జీవామృతం ద్వారా పంటల దిగుబడి తోపాటు భూసారాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వన్ లు దేవీరమ్మ, ప్రసన్నప్ప,ఎల్ త్రీ శ్రీనివాసులు, మరియు ఐసిఆర్‌పిలు మేఘన, సునీత, పిఐసిఆర్‌పిఎస్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అమరాపురం జనవరి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీ పరిధి నందు సచివాలయం దగ్గర కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు అందులో భాగంగా ఇంటి పట్టాలు అర్హులకు ఇల్లు లేని వారికిపట్టటాలను స్థానిక నాయకులు అధికారులు అందజేశారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు ఇంటిపట్టాలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చంద్రప్ప,సర్పంచ్ సదానంద గౌడ్,నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ, శివలింగప్ప, సి. మను, కే మారుతి , రెడ్డి, డీటీ కాంతరాజు. నాగోనహల్లి సిద్దేశప్ప. హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు. సచివాలయ అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు నాయకులు ఇంటి పట్టాలను అందజేశారు.

# పడమటి కోడి పల్లి లో డ్రైడే ఫ్రైడే చెత్త సేకరణ

**బ్రహ్మసముద్రం జనవరి 30 ప్రభాతవార్త**



చెత్త సేకరిస్తున్న దృశ్యం

మండలంలోని పడమటి కోటిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని ప్రజల వద్ద నుండి చెత్త సేకరణ చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని డ్రైనేజీలను శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించారు ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచించారు చెత్తను పార వేయకుండా చెత్త సేకరణ బండి వద్దకు వచ్చి ప్రజలు చెత్తను అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

# వైసీపీ పార్టీని ప్రజలకు చేరువ చేసేందుకే కమిటీలు...!



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**ధర్మవరం,జనవరి30, ప్రభాతవార్త**

ధర్మవరం మునిసిపాలిటీలోని 10వ వార్డులో శ్రీ సత్యసాయిజిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు అధ్యక్షతన చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో బాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం చేశారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనల మేరకు వైసిపి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మనం అందరం ఇప్పటి నుంచే కష్టపడి ప్రజల్లో తిరుగుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా మీరు అందరూ కలిసి పనిచేయాలన్నారు. వైసిపి పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు, సాధారణ ఏ ఎన్నికల్లోనైనా వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని వారికి పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణం పై అందరూ చాలా క్రియాశీలకంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్, ఖాదర్ వలి, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీదేవి, భూదేవిసమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

**ధర్మవరంటౌన్, జనవరి 30 ప్రభాతవార్త**



శ్రీదేవి,భూదేవిసమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

పట్టణంలోని కొత్తపేట వెంకటేశ్వర ఆలయంలో నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలలోభాగంగా శ్రీదేవి, భూదేవిసమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో యాగశాల ప్రవేశం, ద్వారతోరణ ధ్వజకుంభ పూజ, నిత్యహోమాలు అర్చకులు నిర్వహించారు. అదేవిధంగా హంస వాహనంలో పట్టణ పురవీధులలో "స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని హనుమంత వాహనంలో ఊరేగించారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ధ్వజారోహణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవ పూజలు**

**రాయదుర్గం జనవరి 30 ప్రభాతవార్త**



రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి పురోహితులు హరిప్రసాద్ భరద్వాజ్ బృందం ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం నిత్య బలిహరణ శ్రీ భగవత్ వాసుదేవ పుణ్యాహం రక్షాబంధన అంకురార్పణ కలసస్తాపరాధనా ధ్వజారోహణ భరితాడన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. సాయంకాలం శ్రీవారి నిశ్చయ తాంబూలా స్వీకరణ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి కోశాధికారులు జిఎం నరసింహులు ఎస్సారెస్ సత్యనారాయణ కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్ అకౌంటెడ్ వెంకటేశులు ప్రచార కార్యదర్శి కమలాక్షుడు కమిటీ సభ్యులు గుర్నాథరెడ్డి రామిరెడ్డి వెంకటరెడ్డి ఆనందరెడ్డి నరసింహులు తిప్పేస్వామి చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

**ధర్మవరంటౌన్, జనవరి 30 ప్రభాతవార్త**



పసలకొండన్న (ఫైల్ఫోటో)

పట్టణంలోని అరిగెలపోతన్న రైస్ మిల్ సమీపంలో ఒద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని లారీ ఢీకొన్న ప్రమాదంలో టీడీపీ సీనియర్ నాయకుడు మృతిచెందాడు. వన్టౌన్ సీఐనాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పసల కొండన్న (80) టీవీఎస్ ఎక్స్ఎల్‌లో మేడాపురం నుంచి ధర్మవరంకు వస్తున్నాడు. అయితే ధర్మవరం పట్టణంలోకి రాగానే అరిగెల పోతన్న రైసుమిల్ వద్దకు రాగానే ఎర్రగుంట వైపు నుండి దర్మవరం పట్టణలోకి వచ్చే లారీ వెనుక వైపు నుండి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కొండన్న తీవ్రంగా గాయపడటంతో స్థానికులు ఆటోలో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు సీఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరికి వివాహం అయ్యాయి.

# ఎస్‌టియు దశలవారీ ఉద్యమం

**మొదటి దశలో తహసీల్దార్ లకు వినతి పత్రం**

**బ్రహ్మసముద్రం జనవరి 30 ప్రభాతవార్త**



తసిల్దారుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం నందు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలై న12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల ఆర్థిక బకాయిలు చెల్లించుటకు చర్యలు సిపిఎస్ ను రద్దుచేసి, పాతపెన్షన్ విధానం అమలు,కేంద్రప్రభుత్వ మెమో 57 మేరకు 2004 సెప్టెంబర్ కు మునుపు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు (2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర ఉద్యోగులకు) పాతపెన్షన్ ను సత్వరమే అమలు,పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు,ఉద్యోగ,డి ఎ ఉపాధ్యాయ, పెన్షనర్ధకు చెల్లించవలసిన 4డి ఎలను వెంటనే మంజూరు చేయాలి. తదితర సమస్యలపై వినతి పత్రాన్ని జిల్లా అధ్యక్షులు నీలూరు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మరియు బ్రహ్మసముద్రం మండల ఎస్‌టియు నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శీ.రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు పలు హామీలు ఇచ్చి వాటిని నేరవెర్చకుండా మభ్యపెడుతూ అందరిలో ఆందోళనను, అసంతృప్తిని కలుగజేస్తోందని ఈ సమస్యల సాధనకై ఎస్ టి యు ఉద్యమ కార్యాచరణ లో భాగంగా నేడు తహసీల్దార్ లకు వినతి పత్రాలను ఇచ్చామని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే మరింతగా ఉద్యమిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ బ్రహ్మసముద్రం మండలం నాయకులు జి. చంద్రశేఖర్, డి. రవికుమార్, హరిప్రసాద్, మన్సూర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడు మృతి

**లేపాక్షి, జనవరి 30 ప్రభాతవార్త**



మృతి చెందిన సునీల్

లేపాక్షి మండల పరిధిలోని పి.సడ్లపల్లి - పులమతి గ్రామాల మధ్యన ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తూ ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. జూమాకులపల్లికి చెందిన సునీల్ అనే బేల్దారి హిందూపురం వైపు వెళుతుండగా పులమతి వైపు అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో సునీల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఎస్ఐ నరేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ చట్టం పరిరక్షణ కోసం పోరాటం

**- మహాత్మా గాంధీ విగ్రహం ముందు సీపీఎం, వ్య.కా.సం ప్రతిజ్ఞ**

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**



మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేస్తున్న సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై పోరాడుతామని సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంవద్ద ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్పూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న చట్టాన్ని కాపాడుకోవడానికి పోరాడుతామని, గ్రామీణ పేదలకు పని హక్కు కల్పించిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమని ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి గ్రామాభివృద్ధికి తోడ్పడిందన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చిందని, వికలాంగులకు పనులు కల్పించిందని, పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేసి శ్రమకు గౌరవం కల్పించిందన్నారు. వ్యవసాయాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పడిందని ఈ చట్టం పేదలకు పని హక్కును కాలరాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిద్దప్ప, రామాంజినేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు

**- ప్రతి ప్రయోగ శాలలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు**

**- ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తి**

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**



కళాశాలలోని ల్యాబోరేటరీ

ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం నుండి ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు జరుగుతాయని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్ నారాయణరెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రయోగ పరీక్షలు ఆరు రోజులపాటు 6వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు, మధ్యాన్నం 2 గంటలకు రెండు బ్యాచులుగా జరుగుతాయన్నారు. ఇందుకోసం ప్రతి ప్రయోగ శాలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. సీసీకెమెరాలు జిల్లాకేంద్రానికి అనుసంధానం చేయడం జరిగిందని అధికారులు లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారన్నారు. విద్యార్థులెవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ప్రయోగ పరీక్షల రోజుల్లో విద్యార్థులు అరగంట ముందే కళాశాలకు చేరుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాలలో జరిగే ప్రయోగ పరీక్షలకు జూనియర్ కళాశాల, రెండు మోడల్ స్కూల్స్, కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ప్రయోగ పరీక్షలకు 243 మంది జనరల్, 237 మంది వృత్తి విద్య విద్యార్థులు హాజరు కావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు

**- నిబంధనలు పాటించిన వారికి గులాబీ పూలు అందించిన పోలీసులు**

**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త**



సీటు బెల్టు, హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడుపుతున్న వారికి పూలు అందిస్తున్న దృశ్యాలు

రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ప్రయాణం సాగించగలుగుతారని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ బైపాస్ రోడ్డులో వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం



నిర్వహించి సీటు బెల్టు పెట్టుకొని నాలుగు చక్రాల వాహనాలు, హెల్మెట్ పెట్టుకొని ద్విచక్రవాహనాలు నడిపే వారికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చేత గులాబీ పూలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు మన భద్రత కోసమే రూపొందించబడ్డాయని వాటిని అందరూ పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై ఎలా చర్యలు తీసుకుంటామో బాధ్యతగా వ్యవహరించే వారిని అభినందించడం జరుగుతుందన్నారు.

# లాప్ టాప్ వితరణ చేసిన దత్తా ఇన్ ఫ్రా లిమిటెడ్ సంస్థ

**బ్రహ్మసముద్రం జనవరి 30 ప్రభాతవార్త**




లాప్టాప్ వితరణ చేస్తున్న దత్త ఇన్ఫ్రా లిమిటెడ్ సంస్థ దృశ్యం

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని ఎస్.కోనాపురం ఎంపిపి పాఠశాలకు ల్యాప్‌టాప్ నోట్ పుస్తకాలను విరాళం అందించి నదత్తా ఇన్‌ఫ్రా పవర్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్ నోట్ పుస్తకాలనువిరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. దత్తాఇన్‌ఫ్రా పవర్ లిమిటెడ్ సంస్థ హెచ్‌ఆర్ అడ్మిన్ విభాగానికి చెందిన సౌరవ్ మిశ్రా, ప్రాతిక్ పాండే , శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఓభులపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ , గ్రామ సర్పంచ్ వనిత మల్లి పాఠశాల కమిటీ చైర్మన్ సునీత , హైస్కూల్ కమిటీ చైర్మన్ సోమశేఖర్ పాల్గొన్నారు. అలాగే డీలర్ నల్లమల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కె. మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ డిజిటల్ విద్య అభివృద్ధికి ఈ ల్యాప్‌టాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా దత్తఇన్‌ఫ్రా పవర్ లిమిటెడ్ సంస్థకు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతూ సంస్త వారిని సన్మానించారు.

